గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ ఆర్.సుభాష్ రెడ్డి

సివిల్ రివిషన్ పిటిషన్ నెంబరు.102/2015

ఉత్తర్వు:

జూనియర్ సివిల్ జడ్జి, మైలవరం, 15-03-2014న జారీ చేసిన ఓ.ఎస్.నెంబరు.113/2010లో ఐ.ఎ.నెంబరు.89/2014లోని ఉత్తర్వును నిర్ధిష్ట పరచుచూ, తేది.27-11-2014న సి.ఎం.ఎ నెంబరు.10/2014లోని XV అదనపు జిల్లా జడ్జి,కృష్ణ వారి ఉత్తర్వు వలన వ్యధితులై భారత రాజ్యాంగము, ఆర్టికల్ 227 క్రింద ప్రస్తుత సివిల్ రివిజన్ పిటిషను దాఖలైనది.

విభజన మరియు ప్రత్యేక స్వాధీనము కొరకు ఓ.ఎస్.113/2010 దావా దాఖలైనది.తన తండ్రి యొక్క 1/3 వంతు భాగములో సగం భాగస్తుడని హక్కును కోరుతూ, పిటిషనరు నిషేధాజ్ఞను కోరుతూ ఐ.ఎ.నెం. 89/2014 దరఖాస్తును వేసెను, మరియు కారణములతో అది కొట్టి వేయబడినది. సి.ఎమ్.ఎ.నెంబరు.10/2014లో 27-11-2014న సవాలు చేయబడిన ఉత్తర్వు వలన నిర్ధిష్టము చేయబడినది.

ఈ రివిజన్ పిటిషన్లో, పిటిషనరు సహ-యజమాని అని, పిటిషనరు యొక్క ప్రాజ్ఞులు న్యాయవాది అంగీకరించెను, ఆ సందర్భములో, వేరొక సహ-యజమానికి వ్యతిరేకంగా ఎటువంటి నిషేధాజ్ఞ అనుమతింపబడదు. వ్యాజ్యంశము యొక్క ఈ దృష్టి కోణములో మరియు విచారణ కోర్టు అదేవిధంగా క్రింది అప్పీలు కోర్టులు నమోదు చేసిన ఏకకాల నిర్ణయం దృష్ట్యా, సవాలు చేయబడిన ఉత్తర్వులో జోక్యము చేసుకొనుటకు నాకు ఏ కారణము కనుపించుట లేదు.

తదనుగుణంగా, రివిజన్ కొట్టివేయబడినది.ఖర్చులకు సంబంధించి ఎలాంటి ఉత్తర్వు లేదు. పెండింగ్ లో ఉన్న ఇతర దరఖాస్తులు ఏదైనా ఉంటే అవి ముగించబడతాయి.

ఆర్. సుభాష్ రెడ్డి, న్యాయమూర్తి

06, ఫిబ్రవరి, 2015